18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
ఆదివారం 26 జనవరి 2025
పేజీలు 8

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రవాణాశాఖ
ప్రాంతీయ రవాణా యూనిట్ కార్యాలయము,
జగ్గయ్యపేట, ఎన్టీఆర్ జిల్లా.
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో..



ఎం.వెంకటనారాయణ రాజు
మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, జగ్గయ్యపేట

# ఫిబ్రవరి 1న సీఎం చేతులమీదుగా ఇళ్ల తాళాలు

- గత ప్రభుత్వ పొరపాట్లను సరిదిద్ది మరీ లబ్ధిదారులకు ఇళ్లు అందజేత
- రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

వివరాలు 2లో...

గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ
కార్యనిర్వాహక ఇంజనీర్ వారి కార్యాలయం, నందిగామ
భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభదినం.. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన సుదినం..
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.వి.వి.ఎస్.శాస్త్రి
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
జి.రవితేజ
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
ఏ.నరసింహారావు
అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

ఖాతాదారులకు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బందికి
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.
కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్
కేంద్ర కార్యాలయము : మచిలీపట్నం, ఫోన్ : 9866057711
ప్రాంతీయ కార్యాలయము : విజయవాడ, ఫోన్ : 9866057171



బ్యాంకు అందిస్తున్న సేవలు
- అన్ని బ్యాంకుల కంటె సేవింగ్స్ మరియు టర్మ్ డిపాజిట్ల పై అత్యధిక వడ్డీ ఇస్తున్న బ్యాంకు.
- బ్యాంకు డిపాజిట్ల పై రూ. 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ భద్రత.
- అన్ని బ్రాంచీలలో ATMల సౌకర్యం.
- ATM లేని గ్రామాలకు మొబైల్ ATM వ్యాన్ సౌకర్యం.
- ఖాతాదారులకు ATM & RUPAY డెబిట్ కార్డుల సౌకర్యం.
- మొబైల్ బ్యాంకింగ్ యాప్ ద్వారా RTGS / NEFT / IMPS సేవల సదుపాయం.
- అన్ని బ్రాంచీలలో ఖాతాదారులకు సేఫ్ డిపాజిట్ లాకర్ల సదుపాయం.

MOBILE BANKING APPLICATION
Step 1 :
Open Play Store (Or)
QR COde Scanner
Step 2 :
Search
"Krishna DCCB A.P."
Step 3 :
Scan QR Code
& Download Mobile APP

ది. 25-7-2024 నుండి డిపాజిట్ల పై చెల్లించు వడ్డీరేట్లు (సం॥నకు)
సేవింగ్స్ డిపాజిట్ల పై - 4.00%
ఫిక్స్‌డ్ డిపాజిట్ల పై
15 రోజుల నుండి 90 రోజుల వరకు 6.25 %
91 రోజుల నుండి 180 రోజుల వరకు 6.75 %
181 రోజుల నుండి 364 రోజుల వరకు 7.25 %
1 సంవత్సరము నుండి 3 సంవత్సరముల వరకు 7.75 %
3 సంవత్సరముల ఒక్కరోజు మరియు ఆపైన 8.00 %
సీనియర్ సిటిజన్స్‌కు 0.75% } అదనముగా
పి.ఎ.సి.యస్.లకు 0.75% } యివ్వబడును.
ఇతర వివరములకు మీ సమీప కృష్ణా డిసిసిబి బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.



నిజమైన సమాఖ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా భారత ప్రజాస్వామ్య గణతంత్ర వ్యవస్థ బలపడాలని ఆకాంక్షిస్తూ... దేశ ప్రజలందరికీ
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
జై భీమ్ శ్రీనివాస్
న్యాయవాది హైకోర్టు- సుప్రీంకోర్టు.
తెలుగు రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు





రాజ్యాంగ రూపకర్త, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా... ప్రగతి పథంలో దూసుకువెళ్తూ, భారతదేశం నేడు విశ్వగురువుగా అవతరించడం... భారతీయులుగా మనందరికీ గర్వకారణం.ప్రజలందరికీ
గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
నూతక్కి సురేష్ బాబు
తహశీల్దార్, నందిగామ మండలం, యన్.టి.ఆర్ జిల్లా
మరియు కార్యాలయసిబ్బంది

# ఫిబ్రవరి 1న సీఎం చేతులమీదుగా ఇళ్ల తాళాలు



**ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాం**

**గత ప్రభుత్వ పొరపాట్లను సరిదిద్ది మరీ లబ్ధిదారులకు ఇళ్లు అందజేత**

**త్వరలోనే గ్రామీణ పేదలకు 3 సెంట్లు, పట్టణ పేదలకు 2 సెంట్లు ఇంటి స్థలాలు అందజేత**

**2014-19 మధ్య ఇళ్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులందరికీ బిల్లులు చెల్లిస్తాము**

**రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** తణుకు నియోజకవర్గంలోని తేతలిలో ఫిబ్రవరి 1న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అందించే కార్యక్రమం లాంచనంగా ప్రారంభిస్తారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి తెలిపారు. అదే రోజు రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయిన 1.14 లక్షల ఇళ్ల ను ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయా నియోజకవర్గాల్లో ఇళ్ల లబ్ధిదారులకు తాళాలు అందచేస్తారని వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశమందిరంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ సొంత ఇళ్లు కలిగి ఉండాలన్నదే సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని అన్నారు. గత ప్రభుత్వం తీరుతో పేదలకు ఇళ్లు అందించే పథకం కుంటుపడిందని, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మళ్లీ గాడిలో పెట్టి అర్హులందరికీ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి వచ్చిన రూ.4,500 కోట్ల నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో ఇబ్బందులు తలెత్తాయన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో కుదేలైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో సైతం పేదలకు ఇళ్లు అందించాలన్న ఏకైక లక్ష్యంతో రూ.502 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. 2024 డిసెంబర్‌తోనే పీఎంఏవై 1.0 గడవు ముగిసినప్పటికీ సీఎం చంద్రబాబు కృషితో 2025 డిసెంబర్ వరకు కేంద్ర ప్రభుత్వం సమయం పెంచడం జరిగిందన్నారు. దీంతో హౌసింగ్ అధికారులకు, సిబ్బందికి పేదల ఇళ్లు త్వరగా పూర్తి చేయాలన్న ఆదేశాలు ఇప్పటికే ఇవ్వడం జరిగిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

రాష్ట్రంలో అక్కడక్కడా ఇసుక కొరత సమస్య ఉందని గుర్తించి ప్రభుత్వం రూ.5.19కోట్లు తక్షణం కేటాయించి ఉచిత ఇసుక అందించే ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దీంతో పేదల ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి కనిపించిందన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కేవలం సంక్షేమం మాత్రమే కాదని రాష్ట్ర పురోగతికి కారణంగా పేర్కొన్నారు. పీఎంఏవై పథకం లో భాగంగా 7 లక్షల ఇళ్లను ఈ ఏడాది డిసెంబర్ కు పూర్తి చేయాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటికి ఉపాధి పథకంలో భాగంగా 90 నుంచి 100 రోజులు పనిదినాలు ఉన్నాయి కాబట్టి మొత్తం 7 కోట్ల పనిదినాలు వస్తాయి. దీంతో రూ.2100 కోట్లు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఆదాయం చేకూరుతుందన్నారు. ఆ మొత్తం 40 శాతం మెటీరియల్ కాంపొండ్ కింద వాడుకున్నట్లయితే మౌలిక వసతుల కల్పనకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండ జీఎస్టీ రూపంలో కూడా రాష్ట్రానికి ఆదాయం వస్తుందని మంత్రి వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలకు అందించడానికి ఇప్పటికే క్యాబినెట్ లో కూడా ఆమోదించడం జరిగిందన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు అందించడానికి విధి విధానాలు రూపొందించడానికి రాష్ట్ర స్థాయిలో రెవిన్యూశాఖామాత్యులు ఆధ్వర్యంలో ఒక కమిటీ, జిల్లాల్లో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేయనున్నామన్నారు. 2014-19 సమయంలో ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు గత ప్రభుత్వం కేవలం రాజకీయ కక్ష్యతో బిల్లులు ఎగ్గొట్టిందన్నారు. వారికి న్యాయం చేయడానికి సుమారు రూ. 900 కోట్లు ఇవ్వడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఒక నెలలోపే రూ. 40 కోట్లు కేటాయించాలన్న దృక్పదంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. యూనిట్ కాస్ట్ ను కూడా పెంచాలన్న ఆలోచనతో సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో మాదిరిగానే ఇళ్లు నిర్మించుకునే ఎస్సీలకు రూ. 50వేలు, ఎస్టీలకు రూ. 75వేలు అదనంగా ఇచ్చారో అదేమాదిరిగా ఇప్పుడు కూడా ఇవ్వాలన్న ఆదేశాలు త్వరలోనే ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. 2014-19 మధ్యలో ఒక యూనిట్ కాస్ట్ రూ. 2.50 లక్షలు నిర్ణయించి వారికి చేయుతనివ్వగా గత ప్రభుత్వం కేవలం రూ. 30వేలు మాత్రమే ఇచ్చి పేదల ఇళ్ల పథకంకు తూట్లు పొడిచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రమాద బాధితులని ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రమాద బాధితులని కూటమి ప్రభుత్వం అండగా ఆదుకుంటాందని కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ అన్నారు. కానూరు పంచాయితీలో గోపు సత్యనారాయణ ఆధ్వర్యములో 2025 మే 1వ తేదీన చిన్న కానూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదం కారణంగా మరణించిన వ్యక్తి సూరగాని సుబ్రహ్మణ్యంకి ప్రభుత్వం నుంచి కృషి చేసి 5 లక్షలు రూపాయలను పరిహారం నిమిత్తం, మరణించిన వ్యక్తి తల్లి సూరగాని కోటేశ్వరమ్మ బ్యాంకు అకౌంట్ లో జమచేశారని గోపు సత్యనారాయణ తెలియజేసారు. కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీత రాము, బొమ్మిడి పెద ఏడుకొండలు, బొలిశెట్టి నాని, చిన్న,గోపు వెంకటరమణ, మరీదు రాఘవరావు,మోపిదేవి కృష్ణ, బోట్ల వెంకటేశ్వర రావు, ఆముదాలపల్లి పిచ్చయ్య, పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర రావు,మోకా వెంకన్నలు పాల్గొన్నారు.

# నగరంలో రాచరికం చిత్ర యూనిట్ సందడి



**విజయవాడ మేజర్ న్యూస్ :** నగరంలో రాచరికం చిత్ర యూనిట్ సందడి చేసింది. జనవరి 31వ తేదీన విడుదల కానున్న తమ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి ఆదరించాలని హీరో విజయ్ శేఖర్ కోరారు. మొగల్రాజపురంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర హీరో విజయ్ శేఖర్ మాట్లాడుతూ రాయలసీమ నేపథ్యంలో రాచరికం చిత్రాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ప్రముఖ హీరో వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో విలన్ పాత్రలో మొదటిసారిగా నటిస్తున్నారని, ఆయన నటన చిత్రానికి హైలెట్ గా ఉంటుందని తెలిపారు. ఈ చిత్రంలో అప్సర రాణి నటన తెలుగు ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ చిత్రానికి ఇండస్ట్రీకి సంబంధించిన ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేశారని పేర్కొన్నారు. అనంతరం హీరోయిన్ అప్సర రాణి మాట్లాడుతూ కనకదుర్గమ్మ దర్శనంతో విజయవాడ నగరంలో రాచరికం సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విజయవాడ ప్రేక్షకులు తమను ఎంతగానో ఆదరిస్తున్నారని తెలిపారు. రాచరికం చిత్రంలో తన క్యారెక్టర్ ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోయే విధంగా ఉందని ఈనెల 31వ తేదీన విడుదల కానున్న చట్టాన్ని ప్రేక్షకులు వీక్షించి ఆదరించాలని ఆమె కోరారు.

అనంతరం దర్శకుడు సురేష్ లంకలపల్లి మాట్లాడుతూ రాయలసీమ నేపథ్యంలో ఈ చిత్రాన్ని నిర్మించామని, రాచరిక వ్యవస్థ అంటే ఏంటి, ఆ రోజుల్లో ఆ వ్యవస్థ ఎలా ఉండేదనేది ఈ చిత్రం ద్వారా నేటితరం ప్రేక్షకులకు తెలియజేయనున్నట్లు చెప్పారు. ఈ చిత్రంలో కామెడీ, ప్రేమ, యాక్షన్ సన్ని వేశాలు ప్రేక్షకులను ఉర్రుతలూగిస్తాయని తెలియజేశారు. తమ చిత్రాన్ని ప్రేక్షకులు విజయవంతం చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో చిత్ర నిర్మాతలు ఈశ్వర్ చాణిక్య పాల్గొన్నారు.

# మా బిడ్డల భవిష్యత్తుకు న్యాయం చేయండి



**విజయవాడ మేజర్ న్యూస్ :** తమ బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం ప్రైవేట్ కన్సల్టెన్సి ని నమ్ముకుని విదేశాల్లో వైద్య విద్య కోసం తమ బిడ్డలను పంపితే నిలువునా మోసం చేసారని బాధిత తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ బిడ్డలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బాధితులు శనివారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా కోట కరుణ కుమార్ మాట్లాడుతూ 2024 మే నెలలో ఎంబీబీఎస్ కోసం జార్జియా, దేశంలోని యూనివర్సిటీకి మా అబ్బాయి అయిన కోట కిరణ్ పాల్‌ని, దమ్ము మోహన్, దమ్ము ప్రశాంత్, అనే మధ్యవర్తుల ద్వారా ఆల్ఫా ఎడ్యుకేర్ అనే కన్సల్టెన్సీ సంస్థకు వెళ్ళామని చెప్పారు. అక్కడ నుంచి మా అబ్బాయిని జార్జియా యూనివర్సిటీకి పంపించారని, మా అబ్బాయితో పాటు 4 ఆడపిల్లలు, 3 అబ్బాయిలు, మొత్తం 7 మందిని పంపించారని, ఒక్కొక్క అభ్యర్థి ద్వారా 20 లక్షల రూపాయలు వసూలు చేశారని చెప్పారు.అక్కడ యూనివర్సిటీలో, ఫీజులు హాస్టల్ ఫీజులు కట్టకపోవడం వలన మా పిల్లలకు కాలేజీల నుంచి వెళ్ళిపొమ్మంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్లో భోజనాలు కూడా పెట్టడం లేదని మా పిల్లలు చెపుతుంటే మళ్ళీ మేము వాళ్ళకు డబ్బులు పంపించి కట్టిస్తున్నామని అన్నారు. జార్జియా దేశానికి తీసుకువెళ్లి అక్కడ మధ్య వర్తులకు అప్పగిస్తున్నారని, మమ్మల్ని ఇంకా ఎక్కువ డబ్బులు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ఆల్ఫా ఎడ్యుకేర్ వాళ్ళని అడుగుతుంటే మీ పిల్లల భవిష్యత్తు మా చేతిలో ఉందని, బెదిరిస్తున్నారని వాపోయారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తమకు న్యాయం చేయాలని, వీళ్ళపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ఆ కన్సల్టెన్సీ లో అందరూ నకిలీ డాక్టర్లే ఉన్నారని, విజయవాడ పడమట పోలీస్ స్టేషన్ లో డిసెంబర్ 15వ తేదీన కేసు పెట్టానని, ఇప్పటివరకు దమ్ము ప్రశాంత్ ని మాత్రమే తీసుకొచ్చారని, వారిని కూడా తీసుకువచ్చి వెంటనే వాళ్ల మీద కేసు రిజిస్టర్ చేసి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఆల్ఫా ఎడ్యుకేర్ వారిని ఈ విశాల మీద అడుగుతుంటే మేము కడప అని బెదిరిస్తున్నారని, మమల్ని ఎవరు ఏం చేయలేరని, మీ ఇష్టం వచ్చిన చోట చెప్పుకోండి అని అంటున్నారని చెప్పారు. ఆ సంస్థను నడిపించే వారందరిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. బాధితులు తరఫున ప్రజా అధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలింటి సుదర్శన్ మాట్లాడుతూ ప్రైవేట్ విద్య ఎంబిబిఎస్ కన్సల్టెన్సీ ఆగడాలు ఎక్కువయ్యాయని, అన్యాయంగా కోట్లు గడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆల్ఫా ఎడ్యుకేర్, రైల్వే కోడూరు, కడప జిల్లా ఆల్ఫా ఎడ్యుకేర్ యాజమాన్యం ( వేముల అఖిల్ ఎండి, వేముల అంకయ్య, చైర్మన్ వేముల సుబ్బలక్ష్మమ్మ, చైర్మన్ 2) వారు రైల్వే కోడూరులో ఆల్ఫా ఎడ్యుకేషన్ ఆఫీస్ పెట్టుకొని, దమ్ము మోహన్, దమ్ము ప్రశాంత్, కొందరు మధ్యవర్తులను నియమించుకొని, రాష్ట్రవ్యాప్తంగా ఎంబిబిఎస్ సీట్లు ఇప్పిస్తామని, జార్జియా,ఫిలిఫిన్స్ దేశాలకి పంపిచ్చుటకు ఒక్కొక్క అభ్యర్థి నుండి 20 లక్షలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వారిని మూడు నెలలు మూడు నెలలు వీసా మీద పంపి జాయిన్ అయిన తర్వాత వారి వీసాలు రెన్యువల్ చేయటం లేదని, అక్కడ యూనివర్సిటీలలో కన్సల్టెన్సీ వారు సరిగా ఫీజులు కట్టడం లేదని, హాస్టల్ ఫీజు కూడా కట్టడం లేదని, యూనివర్సిటీ కి కూడా ఫీజులు కట్టడం లేదని మా పిల్లలు చెబుతున్నారనీ అన్నారు. మేము వారికి డబ్బులు పంపించి వాళ్ళని చదివించుకుంటున్నామని, కన్సల్టెన్సీ వారు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు మాత్రమే కడుతున్నారని,10 లక్షల దోచుకుంటున్నారని వాళ్ళని అడిగితే మీ పిల్లల భవిష్యత్తు మా చేతిలో ఉందని బెదిరిస్తున్నారని అన్నారు, జార్జియా దేశంలో వీసా రెన్యువల్ చేసుకోక పోతే అత్యధికంగా పెనాల్టీలు వేస్తారని, దేశద్రోహం కేసు కూడా కడతారని, తల్లిదండ్రులు వాపోతున్నారని అన్నారు. ఈ విషయంలో హోమ్ మినిస్టర్ ని, డిజిపిని, లోకేష్, సిపి ని కూడా కలిసామని, పవన్ కళ్యాణ్ ఆఫీస్ లో కూడా లెటర్ ఇచ్చామని, ఇంతవరకు వాళ్ల మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఈ విషయంలో ముఖ్యమంత్రి కల్పించుకొని వీళ్ళ మీద చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అన్నారు. సమావేశంలో బాధితుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 6 తేదీన హలో బీసీ.. చలో ఢిల్లీ



### హాజరుకానున్న 26 రాష్ట్రాల ఎంపీలు, కేంద్ర మంత్రులు

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 6 తేదీన హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో 26 రాష్ట్రాలకు చెందిన ఎంపీలు, కేంద్ర మంత్రులు హాజరవుతారని చెప్పారు.. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు, బీసీల కుల గణన ఏర్పాటు లక్ష్యంగా కార్యక్రమం తలపెట్టినట్లు చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్ నివాసంలో ఢిల్లీలో ఫిబ్రవరి 6వ తేదీన జరగనున్న హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను సంఘం నాయకులు రంగు విక్రమ్, చింతా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నరేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సమస్యలపై గత ఐదు దశాబ్దాలుగా పోరాడుతున్న జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఢిల్లీలోనీ ఏపీ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీజేపీ తరపున రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య ప్రధాని మోడీతో పాటు ఇతర కేంద్ర మంత్రుల దృష్టికి బీసీల సమస్యలను తీసుకువెళ్లారన్నారు. వారి సూచన మేరకు బీసీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి అక్కడ చేసిన తీర్మానాలను తమ దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలను పరిష్కారం చేస్తామని మోడీ హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో 26 రాష్ట్రాలకు చెందిన వివిధ పార్టీల ఎంపీలు హాజరవుతారన్నారు. గతంలో ఎన్నడు జరగని ఈ విధంగా ఈ సమావేశానికి ప్రాచుర్యం సంతరించుకుందాన్నారు. గత 15 సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘం తరపున ఎన్నో కార్యక్రమాలు తలపెట్టి అనేక పదవులు చేసిన తనకు రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం ఇచ్చి ఢిల్లీలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి సం బంధించి తనకు బాధ్యతలు అప్పచెప్పిన కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ నుంచి 500 మంది బీసీ నాయకులు ఈ రౌండ్ టేబుల్ సమావే శంలో పాల్గొంటారన్నారు. అనంతరం సంక్షేమ సంఘం నాయకులు రంగు విక్రమ్, కర్రీ వేణుమాధవ్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలో చేపట్టనున్న రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం అవ్వాలని కోరారు. బోను దుర్గా నరేష్ నేతృత్వంలో చేపట్టబోయే ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొనాలన్నారు. అదేవిధంగా బోను దుర్గ నరేష్ జన్మదినం సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్‌గా రంగు విక్రమ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత శ్రీను, పెంట సాయికిరణ్, పోతిన వరప్రకాష్, పొట్నూరి దుర్గ ప్రసాద్, గద్దం బాజీ పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి

### ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ, మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాలల ఎన్టీఆర్ ట్రోఫీ స్కూల్ గేమ్స్ & స్పోర్ట్స్ పోటీలను స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే రాము శనివారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, సమయపాలన, క్రీడా స్ఫూర్తి అలవడుతుందన్నారు. క్రీడాస్ఫూర్తి ద్వారా విద్యార్థులు తమ నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను తేలికగా అధిగమించగలరన్నారు. బాల, బాలికలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు చదువుల్లో బాగా రాణించాలంటే ముందు బాడీ ఫిట్నెస్ గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 2టౌన్ సిఐ దుర్గాప్రసాద్, స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చేకూరు జగన్మోహనరావు, జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్, అంతర్జాతీయ కోకో రిఫర్ మడకా ప్రసాద్, నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, పాల్గొన్నారు.

## చిత్రలేఖన పోటీల్లో కొమ్మారెడ్డి విద్యార్థిని ప్రతిభ



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కృష్ణాజిల్లా విద్యాశాఖ శుక్రవారం మచిలీపట్నం మున్సిపల్ స్కూల్లో నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖన పోటీలలో బంటుమిల్లికి చెందిన కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థి తన ప్రతిభను కనబరిచింది. 6,7,8 తరగతుల విభాగంలో 8వతరగతికి చెందిన కొమ్మారెడ్డి విద్యార్థి ఎన్. గీతిక ప్రియ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. ఈవిద్యార్థికి శనివారం మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో బహుమతి ప్రధానం చేశారు. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థినిని స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ కరస్పాండెంట్ కె.ఎస్.వి.జి.శోభ స్కూల్ హెచ్.ఎం. ఎన్ శ్రీనివాసరావు పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు

## దాతల ఔదార్యంతో అభివృద్ధి తథ్యం : ఎమ్మెల్యే కాగిత



**గూడూరు మేజర్ న్యూస్ :** దాతల ఔదార్యంతో అభివృద్ధి జరగటం ఎంతో ఆనందంగా ఉందని ఆడిటోరియం నిర్మాణం చేసిన సోమేశ్వరరావుకు ప్రత్యేకంగా అభినందించామని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు దాతల సహకారంతో నిర్మించిన ఆడిటోరియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ మల్లవోలు గ్రామంలో ఉన్న హై స్కూల్ లో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడే ఆడిటోరియంను (రూ.15 లక్షల విలువ గల )నిర్మించి ఇచ్చిన సోమేశ్వరరావును ప్రత్యేకంగా అభినందిస్తున్నామని ఇటువంటి దాతల వల్ల అభివృద్ధి తథ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల అధ్యక్షులు పోతన స్వామి నాయుడు, హరి రామ కృష్ణ, కాన గాని శ్రీనివాస్, నాగబాబు, చిన్న బిగ్, బాసం శెట్టి శ్రీను, ఏడుకొండలు, ప్రత్తిపాటి శ్రీను, కూటమి ప్రభుత్వ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు పరిపూర్ణ విజ్ఞానవంతులు కావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, మార్కుల సాధనే పరిపూర్ణ జ్ఞానం కాదనీ, విద్యార్థులు పుస్తకపఠనం ద్వారా విజ్ఞానం కూడా పొందాలని సూచించారు. క్రమశిక్షణ కలిగిన శీలవంతమైన విద్యను అభ్యసించాలన్నారు. ఇంటర్లో చెడు సావాసాలకు గురికాకుండా ఉత్తమ నడవడికతో ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. విద్యాసంస్థ కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయరాధిక, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, సీఐ కె.ఈశ్వరరావు, ప్రముకులు విస్సంశెట్టి మొగిలేశ్వరగుప్తా, అడపా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి మైత్రీ సాయం

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరుకోట ప్రాంతంలో గత కొన్ని రోజుల క్రితం వాటాల శ్రీనివాసరావు కుటుంబానికి చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగి కట్టుబట్టలు మినహా సామాను మొత్తం తగలబడి బూడిద అయిపోవడంతో నిరశ్రయులుగా మారారు. అప్పటినుండి వారు సాయం కోసం ఎదురుచూస్తున్నారని స్థానికుల ద్వారా తెలుసుకున్న మైత్రీ బృందం వెంటనే స్పందించి ఈరోజు వారికి అత్యవసరమైన వంట సామాగ్రి పాత్రలు, గ్యాస్ పొయ్యి మొదలైన 10 వేల రూపాయలు విలువ గల వస్తువులు వితరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు మైత్రీ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైత్రీ ఫౌండేషన్ సెక్రటరీ ధైవపు రాధాకృష్ణ, గౌరవ సభ్యులు రామకృష్ణ మాస్టారు వక్కంటి రమాదేవి పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కరానికి కృషి



**గుడివాడ మేజర్ న్యూస్ :**గుడివాడ నియోజకవర్గ పరిధి లోని కార్మిక వర్గాల సంక్షేమానికి తాను అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. 'మీ కోసం మీ వెనిగండ్ల' పర్యటనను ఎమ్మెల్యే రాము శనివారం నిర్వహించారు. పట్టణంలోని సత్యనారాయణ పురం, గౌరీశంకరపురములో ఎమ్మెల్యే రాము పర్యటన నిర్వహించారు. ఎమ్మెల్యే రాము పలు ప్రాంతాల్లో సమస్యలపై స్థానికులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఏలూరు రోడ్డులోని ఆర్కే కాంప్లెక్స్ వద్ద తాఫీ కార్మికులతో మాట్లాడి కార్మిక వర్గాలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్మిక వర్గాల శ్రేయస్సుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పర్యటనలో టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, రాము వ్యక్తిగత సిబ్బంది పాల్గొన్నారు.

## మురుగు కాలువలో పడి వృద్ధుడు మృతి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయవాడ మెయిన్ రోడ్డులోని బేతవోలులోని ఆదిత్య వాటర్ ప్లాంట్ దగ్గర ఉన్న మురుగు కాలువ లో పడి గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందినట్లు 1టౌన్ సిఐ కె. శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృద్ధుడికి సుమారు 60 నుండి 70 సం వయస్సు ఉంటుందన్నారు. మృతి చెందిన వ్యక్తి తెలుపు రంగు మాసిన గడ్డంతో, నీలం రంగు చొక్కా నలుపు రంగు ప్యాంట్ ధరించినట్లు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు 1టౌన్ పోలీస్ స్టేషన్కి తెలియజేయాలని తన ప్రకటనలో పేర్కొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగమే దేశ సమైక్యత, అభివృద్ధికి కారణం



**గుడివాడ, మేజర్ న్యూస్:** అంబేద్కర్ రాజ్యాంగమే దేశ సమైక్యత, అభివృద్ధికి కారణమని బీజేపీ పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక టిడ్కో కాలనీలో ఆర్.కె అధ్వర్యంలో బీజేపీ శ్రేణులు అంబేద్కర్ చిత్రపటానికి శనివారం క్షీరా భిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్కే మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసి 75 సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా ఆయనకు ఘన నివాళ్ళు అర్పించడం జరిగిందన్నారు. కుల, మతాలకు అతీతంగా భారతదేశం ఎంతో అభివృద్ధి పొందుతుందంటే ఆ మహానుభావుడు అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవరపల్లి చిన్న, మహిళ మోర్చా అధ్యక్షురాలు బోనం గోపిక, సభ్యులు రుద్రపాటి హంసలేఖ, రీటా, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది..



### ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం

### యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి.రాజశేఖర్‌బాబు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్యులమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్త శుద్దితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు.

1950వ సంవత్సరంలో ఏర్పాట్కైన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజ్కైన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు. పౌరులను చ్కైతన్యవంతులను చేసి ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ పేరులను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భాగస్వామ్యులు కావాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు హక్కును పొందలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్లగా నమోద్కై ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలన్నారు. ఎన్నికలలో జాతి కుల మతాలకు తావులేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటర్లగా పేర్లను నమోదు చేసేకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు యువత కృషి చేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డివో చ్కైతన్య, ఎన్‌ఎస్‌ఎస్ స్టేట్ కో–ఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కో–ఆర్డినేటర్ కె. రమేష్, ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ బి. యుగ్రంధర్, పోర్మం ఫర్ చ్కైల్డ్ రైట్స్ జిల్లా కో–ఆర్డినేటర్ అరవ రమేష్ వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్లకార్డు ప్రదర్శించి ర్యాలీలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు పొందడం, ఓటు వేయడం మనందరి బాధ్యత

### జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఓటు హక్కు పొందడం, ఓటు వేయడం మనందరి బాధ్యత కావాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లాస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మన దేశానికి స్వాతంత్రం రాకముందు అందరికీ ఓటు హక్కు లేదని, అయితే స్వాతంత్రానంతరం 1950లో భారత ఎన్నికల సంఘం ఏర్పడిందని, అందరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు ఓటు హక్కు ప్రాధాన్యత, ఓటు వేయడం పట్ల అవగాహన కల్పించే అనేక కార్యక్రమాలు చేపట్టడం వల్ల, గత ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 65% పోలింగ్ నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్లో 85% వరకు, మన జిల్లాలో 87 శాతం పోలింగ్ నమోదయిందన్నారు. మనం ప్రాథమిక హక్కుల కోసం పోరాడినట్లుగానే ఓటు వేయడం మన ప్రాథమిక హక్కుగా ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం ఓటర్ల డేటా ప్రకారం ఇవ్వ ఓటర్ల శాతం తక్కువగా ఉందని దీన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు కావున 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కు వినియోగించుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. మనం ఈరోజు ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రతిజ్ఞ చేశామని, మనం చేసిన



ప్రతిజ్ఞ మనం అమలు చేయడం మర్చిపోవద్దని అన్నారు. డి ఆర్ వో కె చంద్రశేఖర రావు మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. మన ఇరుగుపొరుగు దేశాలతో పోలిస్తే మన దేశం గొప్పతనం తెలుస్తుందని, రాజ్యాంగ నిర్మాతలు అంత పకడ్బందీగా రచించారన్నారు. గతంలో 25 సంవత్సరాలకు, ఆ తదుపరి 21 సంవత్సరాలకు, ప్రస్తుతం 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పిస్తున్నారని అన్నారు. ఆధార్ మాండేటరీ ఎలాగో,ఓటు హక్కు అలాగే పొందాలన్నారు. ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకుంటే ఓటర్ కార్డు ఇంటికే వస్తుంది అన్నారు. ప్రతి ఇంటిలో అర్హత గల వారందరూ ఓటు హక్కు పొందాలని సూచించారు. బందరు ఆర్డిఓ కే స్వాతి మాట్లాడుతూ అడ్వాన్సుగా 17 సంవత్సరాల నిండిన వారుకూడా ఓటరుగా నమోదు కావచ్చుని, వీరికి 18 సంవత్సరాలు నిండిన రోజున ఓటర్ కార్డు ఇవ్వబడుతుందన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్ ఓటరు దినోత్సవ ప్లెడ్జి చదివి అందరితో ప్లేడ్జీ చేయించారు. భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రసంగాన్ని లైవ్ లో వీక్షించారు. సీనియర్ సిటిజన్ ఓటర్ వేమూరి రత్నగిరి రావు దంపతులను సత్కరించారు. కొత్త ఓటర్లకు ఓటర్ కార్డులు అందజేశారు.వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, చిత్రలేఖనం, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్, మెమెంటో అందజేశారు.అంతకుముందు నగరంలోని వివిధ కళాశాలలు పాఠశాలల విద్యార్థులచే స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీని డిఆర్ఓ కె చంద్రశేఖర రావు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఓటు విలువ తెలుసుకో, ఓటు హక్కు మనందరి బాధ్యత వంటి నినాదాలతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమాల్లో డీఈవో పివిజె రామారావు, ఆర్ ఐ ఓ సాల్మన్ రాజు, డి ఎస్ డి ఓ ఝాన్సీ లక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, డిప్యూటీ డిఇఓ శేఖర్ సింగ్, ఎం ఈ ఓ దుర్గాప్రసాద్, తాసిల్దార్లు నాగభూషణం మధుసూదన్ రావు, కలెక్టరేట్ ఏవో తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ కమిషనర్

**పెడన, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి తన ఓటు హక్కును పొంది ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి తాసిల్దార్ కే అనిల్, మున్సిపల్ కమిషనర్ ఏం గోపాలరావు అన్నారు. ఈ మేరకు 15వ జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఓటు యొక్క ప్రాధాన్యత, వినియోగించుకోవలసిన ఆవశ్యకత, గురించి వివరించారు. ఓటు ద్వారా మన దేశ భవిష్యత్తును మనమే తీర్చిదిద్దే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక బట్ట ధ్యాన కోటయ్య జిల్లా పరిషత్ హై స్కూలు నుండి రైల్వే గేటు వరకు ర్యాలీని నిర్వహించారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన సమావేశంలో సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. అంతేగాక ప్రతి పక్కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఎక్కల శ్యామలయ్య, వైసీపీ కౌన్సిల్ సభ్యుడు పిచ్చుక నాగ సతీష్ బాబు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సచివాలయ సిబ్బంది, బిఎల్వోలు, రెవిన్యూ మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటును ప్రాథమిక హక్కుగా గుర్తుంచుకోవాలి



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** ఓటు వేయడం మన ప్రాథమిక హక్కుగా ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని స్థానిక ఇంచార్జ్ తాహసిల్దార్ కాగిత పూర్ణచంద్రరావు అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక జూనియర్ కాలేజీలో ఓటుకు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతగా గుర్తించాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వయోవృద్ధులకు పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.శివ శంకర్, రెవిన్యూ సిబ్బంది బిఎల్వోలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన వారందరికీ ఓటు కల్పించడం మన దేశానికే సాధ్యం

### ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 25 మేజర్ న్యూస్ :** అర్హత కలి గిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశానికే సాధ్యమైందని పామర్రు శాసనసభ్యుడు వర్లకుమార్ రాజా పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని పామర్రు లోని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత అధికారులు, పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు కలిసి పాఠశాల ప్రాంగణం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీగా ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన ఓటర్లుగా నమో దైన యువతకు ఓటర్ గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే కుమార్ రాజా చేతుల మీదుగా అందజేశారు. అలాగే ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో మండల స్థాయి విజేతలకు ఎమ్మెల్యే కుమార్ రాజా బహుమతులను అందించారు. అలాగే వృద్ధులైన ఓటర్లను గుర్తించి సుమారు 15 మంది సీనియర్ ఓటర్లను శాలువా, పూలదండలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా సత్కరించిన సీనియర్ ఓటర్ల కాళ్లకు నమస్కరించి వారి ఆశీర్వాదాలు అందుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి.రవికాంత్, నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి, వెనుకబడిన తరగతుల జిల్లా సంక్షేమ అధికారి జి.రమేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణ డెల్టా తూర్పు ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, మండల విద్యాశాఖ అధికారి జి.పద్మవాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎ.ఇందిరా రాణి, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శుభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ పురస్కారం





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు-2024 లభించింది. శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు నిర్వహించే వినూత్న కార్యక్రమాలు, ఓటర్లను జాగృతం చేయడం తదితర అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు కలెక్టర్ లక్ష్మీశ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న లక్ష్మీశను సీఎస్ విజయానంద్‌తో పాటు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఎ.వెంకటేశ్వరరావు, జిల్లా అధికారులు అభినందించారు.

# ప్రయాణికుల క్షేమమే డ్రైవర్ల భద్రత

## బాధ్యతతో వాహనాలు నడపాలి

## ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఏ.మోహన్






**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రయాణికుల క్షేమమే డ్రైవర్ల భద్రతగా భావించి వాహనాలను జాగ్రత్తలు పాటిస్తూ నడపాలని ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఏ.మోహన్ పేర్కొన్నారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాహోవోత్సవం సందర్భంగా ఐఎఫ్టీయూ ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన రోడ్డు భద్రతా సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోహన్ మాట్లాడుతూ విజయవాడ నగరంలో రోడ్లు పెరగక పోయినా వాహనాలు విపరీతంగా పెరిగాయని ఈ కారణంగా రద్దీ ఏర్పడి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. ఈ పరిస్థితులలో వాహనదారులు అందరూ వ్యక్తిగతంగా బాధ్యత తీసుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీటింగ్ కెపాసిటీకి మించి ప్యాసింజర్లను ఎక్కించుకోరాదని హిత బోధ చేశారు. ట్రాఫిక్ నిబంధనలు, రవాణా చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయని వాటిని అనివార్యంగా అమలు చేయాల్సిన బాధ్యత ఆర్టీవో, పోలీస్ డిపార్ట్మెంట్ లపై ఉందని కావున డ్రైవర్లు వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఫోర్స్ లో ఉంచుకోవాలని తెలియజేశారు.



ప్రగతిశీల ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మరో ముఖ్యఅతిథి అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) ఏ.వి.ఎల్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతి డ్రైవరు తన కుటుంబానికి ముఖ్యంగా తన పిల్లలకు హీరోలా ఉండాలన్నారు. వ్యసనాల బాట పట్టిన ఏ తండ్రిని తన పిల్లలతో పాటు సమాజం గౌరవంగా చూడదన్నారు. కావున తాగుడు వంటి వ్యసనాలను వదులుకోవాలని చెప్పుకొచ్చారు. ప్యాసింజర్లను ఎక్కించుకునేప్పుడు, దిగేటప్పుడు ఆటోలను తప్పనిసరిగా రోడ్డు పక్కకు తీసి ఆపాలని కోరారు. ఒక్క నిమిషమే కదా అని రోడ్డుపై ఆపివేస్తే ట్రాఫిక్కి విపరీతమైన అంతరాయం కలుగుతుందని అన్నారు. తమకు కేసులు రాయడం సరదా కాదని అటువంటి పరిస్థితి కల్పించకుండా వాహనదారులే ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు సక్రమంగా లేకపోతే ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులకు కూడా ఎలాంటి పరిహారం రాదని గుర్తు చేశారు. డ్రైవర్ల కుటుంబాలు భద్రతగా ఉండాలంటే ప్రయాణికుల భద్రత తమ బాధ్యతగా భావించాలని కోరారు. ఇంకా ఈ సభలో ఆర్టీవో ప్రవీణ్, ఆర్టివో వెంకటేశ్వరరావు, రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోన్ 2 అధ్యక్షులు ఎమ్ రాజబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎండి అలీ, ఐ ఎఫ్ టు యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, జిల్లా అధ్యక్షులు ముని శంకర్ తదితరులు మాట్లాడారు. అతిథులకు యూనియన్ నాయకులు పుష్ప గుచ్చాలు అందించి ఆహ్వానించారు. ఈ సభలో 250 మందికి పైగా ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



## 18 సంవత్సరాల నిండిన ప్రతి పౌరుడు ఓటు నమోదు చేసుకోవాలి

## ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం

## పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక

**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని మండలంలోని పేర్లపాడు గ్రామంలో సర్పంచ్ మన్నె సాత్విక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు.ఓటు హక్కు దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, 18సంవత్సరాలు నిండిన యవతను ఓటర్లుగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడం ఓటర్ల దినోత్సవ ప్రధాన లక్ష్యం అని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఓటు ప్రభావం గురించి అవగాహన కల్పించే ప్రచారాలు ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేయాలని, అలాగే అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోంది ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్ ఓటర్లను సర్పంచ్ సాత్విక పుష్పగుచ్చాలిచ్చి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వీఆర్వో రామారావు,బిఎల్ఓ కోటేశ్వరరావు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్న కృష్ణాజిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందుకున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం (నేషనల్ ఓటర్స్ డే) సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నారు. గత ఏడాది కృష్ణాజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిగా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణ, తప్పులు లేని, ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించడంలో అత్యుత్తమ పనితీరు కనపరిచినందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు డీకే బాలాజీని ఎంపిక చేశారు.

## ఉత్తమ ఓటరు నమోదు అధికారిగా ఆర్డీవో బాలకృష్ణ



**నందిగామ, జనవరి 25, మేజర్ న్యూస్:** 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళా క్షేత్రం, విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్ ) విజయానంద్ చేతులమీదగా ఉత్తమ ఓటురు నమోదు అధికారి అవార్డు నందిగామ ఓటురు నమోదు అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కే బాలకృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆర్డిఓకు వివిధ శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## తహసీల్దార్ వెంకట శివయ్యకి అత్యుత్తమ గౌరవం



**గన్నవరం, జనవరి 25, మేజర్ న్యూస్ :** గన్నవరం తహసీల్దార్, గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారి గా విధులు నిర్వహిస్తున్న కట్ట వెంకట శివయ్యకి అత్యుత్తమ గౌరవం లభించింది. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిచే ఉత్తమ సహాయ ఎన్నికల నమోదు అధికారి గా ఎంపిక చేయబడ్డారు. 2024 సంవత్సరానికి గానూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల అభ్యాస పురస్కారం శనివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఆయనకు ప్రదానం చేయబడింది. ఈ ప్రతిష్టాత్మక గౌరవం ఆయన 2024 సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలలో అత్యదిక ఓటర్ టర్న్ ఔట్ సాధించడంలో ప్రతిభ చూపడం, ఏం ఎల్ సి ఎన్నికల డి నోవో ఎలక్ట్రోరల్ రోల్ సిద్ధం చేయడం, ఓటర్ ల ప్రత్యేక సంక్షిప్త సవరణలో (ఓటర్ నమోదు) ఎలక్ట్రోరల్ రోల్ సిద్ధం చేయడంలో చూపిన సమర్థతకు గుర్తింపుగా అందజేయబడింది. ప్రజాస్వామ్యం బలోపేతం చేయడంలో చూపించిన నిబద్ధతకు దక్కిన రాష్ట్రస్థాయి పురస్కారం.

## జోయాలుకాస్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కొల్లు నీలిమ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం జిల్లా పరిషత్ సెంటర్‌లోని రెవెన్యూ కల్యాణ మండపంలో జనవరి 25, 26,27 తేదీల్లో నిర్వహిస్తున్న జోయాలుకాస్ ఎగ్జిబిషన్ ను కొల్లు నీలిమ శనివారం ఉదయం ప్రారంభించడం జరిగింది. మచిలీపట్నంలో ప్రతి ఒక్కరూ ఈ వచ్చి ఈ ఎగ్జిబిషన్ను సద్వినియోగం చేసుకోవాలని నీలిమ కోరారు.అలానే అతి త్వరలోనే మచిలీపట్నంలో జోయాలుకాస్ షోరూమ్ ఏర్పాటు చేయాలి అని కొల్లు నీలిమ అన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం..



## పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాట్లు పూర్తి...

## తుది ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసి సిద్ధం చేయాలని జిల్లా డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు చేపట్టిన తుది ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, డిఆర్ఓ కే చంద్రశేఖర రావు అడిషనల్ ఎస్పీలు బి. సత్యనారాయణ, ఎన్వి నాయుడు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం సిట్టింగ్ ఏర్పాట్లు ఉండాలని వివిఐపి, వీఐపీ, పబ్లిక్, జిల్లా అధికారులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాట్ల ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈనెల 26వ తేదీ నేడు ఆదివారం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉదయం 9 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, అనంతరం పోలీస్ దళాలచే గౌరవ వందన స్వీకరణ, అనంతరం సందేశం ఉంటుందన్నారు. 9.35 నిమిషాలకు వివిధ ప్రభుత్వ శాఖలచే అలంకృత శకటాల ప్రదర్శన ఉంటుందని వివరించారు. అనంతరం ఉదయం 10 గంటలకు పాఠశాలల విద్యార్థిని విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందన్నారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే విధంగా ఆయా ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్ సందర్శన ఉంటుందన్నారు. అనంతరం 10:45 నిమిషాలకు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహుకరణ, అనంతరం 11:45 నిమిషాలకు వందన సమర్పణతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.



## చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కొత్తగా ఓటు వచ్చిన వారికి ఓటరు కార్డులు అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. తహసీల్దార్ డి.వనజాక్షి, ఈవో పి.వి.మాధవేంద్రరావు, వీఆర్వోలు మత్తి గోపాలకృష్ణ, మట్టా ఆంజనేయులు, బీఎల్వోలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గొట్టుముక్కలలో ఘనంగా ఓటర్ల దినోత్సవం



**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో సర్పంచ్ తుల్లి మల్లి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు. అందుకోసం ఈ రోజున మనం ఓటు యొక్క ప్రాముఖ్యతను అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటర్లుగా నమోదు చేయించాలి అని సూచించారు. గొట్టుముక్కల గ్రామంలో ఎక్కువ సార్లు ఓటు హక్కు వినియోగించుకున్న సీనియర్లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సిహెచ్ వనిత, విఆర్ఓ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐకు శుభాకాంక్షలు తెలిపిన దేశం నాయకులు




**పామర్రు జనవరి 25 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అవినాష్ ను స్థానిక తెలుగుదేశం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తోట్లవల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వల్లూరు రాంబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి వల్లూరు కుమార్, ఈడుపుగంటి జాన్, ముసుగు అఖిల్, వల్లూరు సుధీర్, కోటయ్య తదితరులు ఎస్ఐకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

## ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి



**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** ద్విచక్ర వాహన దారుల సుక్షిత ప్రయాణానికి హెల్మెట్ దిక్సూచి లాంటిదని ఎస్ఐ బి రాజు అన్నారు. స్థానిక ప్రధాన రహదారిపై శనివారం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిం చని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ లేని కారణంగా తలకు తీవ్ర గాయాలయి ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనాదారులకి వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డుపై ప్రయాణం చేసి గమ్యానికి చేరుకోవాలని తెలిపారు. యువత రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు. రోడ్డుపై ద్విచక్ర వాహనం వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులకు స్వయంగా హెల్మెట్ పెట్టి ఎస్ఐ సూచనలు చేశారు. అనంతరం మద్యం సేవించి, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్ధాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనల కు విరుద్ధంగా వాహనదారులు వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యఘర్ పై ప్రజల్లో అవగాహన పెంచాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన పెంపొందించాలనీ, సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసుకునేలా వారిని చైతన్యపరచాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, మెప్మా పీడీ పి. సాయిబాబు సూచించారు. శనివారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ, మూడు కిలోవాట్ల సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ కెపాసిటీ ద్వారా 300 యూనిట్లకు పైగా విద్యుత్ వినియోగించుకోవచ్చనీ, రూ.78 వేల సబ్సిడీ లభిస్తుందన్నారు. గృహ అవసరాలకు పోను మిగిలిన విద్యుత్తు విద్యుత్ శాఖ కొనుగోలు చేసి తగిన మొత్తం అందిస్తారని తెలిపారు. సబ్సిడీపోగా మిగిలిన మొత్తాన్ని పూచీకత్తులేకుండా బ్యాంకు రుణం పొందవచ్చన్నారు. సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్ సూర్యుని వేడిని పీల్చుకోవటం వల్ల ఇళ్లు చల్లగా ఉంటాయనీ, ప్యానెల్స్ చుట్టూ చల్లటిగాలి ఉంటుందన్నారు.

## పశుపోషకులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత



**బంటుమిల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని పశుపోషకులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. శనివారం పెడన నియోజక వర్గం బంటుమిల్లి మండలం నాగేశ్వరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని పెడన నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. పశుపోషకులకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ తగిన నిధులు కేటాయిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఈ క్రమంలో పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి, ఆర్థిక అండను కలగచేయడానికి వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. పశుసంవర్ధక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి 20-01-2025 నుండి 31-01-2025 వరకు అన్ని గ్రామలలో పశు ఆరోగ్య శిబిరాలు, అవగాహనా సదస్సులు నిర్వహిస్తారన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే



**పామర్రు జనవరి 25 మేజర్ న్యూస్ :** పామర్రులోని కంచర్ల రామారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనం ను స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డన చేసిన ఆయన అనంతరం వారితో కలిసి ముచ్చట్లు చెబుతూ భోజనం చేశారు. అలాగే విద్యార్థులకు ఒక తల్లి లా భోజనం తినిపిస్తూ ఆయన చూపిన ఆత్మీయతను ఈ సందర్భంగా పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.ఇందిరా రాణి, మండల విద్యాశాఖ అధికారి జి.పద్మ వాణి, పలువురు అధికారులు, తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.4.65 లక్షలతో 241 గోకులం షెడ్లు నిర్మాణం


### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్





**చల్లపల్లి మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో రూ.4.65 లక్షలతో 241 గోకులం షెడ్లు నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శనివారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డలో లబ్ధిదారుడు డొక్కు నాగబాబు ఉపాధి నిధులు రూ.2.30 లక్షలతో నిర్మించుకున్న 50 గొర్రెల గోకులం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశు పోషకుల ఆర్థిక ప్రగతికి ప్రోత్సాహం అందించేందుకు విస్తృత సంఖ్యలో గోకులం షెడ్ల నిర్మాణానికి ఉపాధి పథకం నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గొర్రెలు, మేకల పెంపకం దారులకు గోకులం షెడ్లు నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందని గుర్తించి కూటమి ప్రభుత్వం గోకులాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పశు పోషకుల గొర్రెలు, మేకలు అనేకసార్లు రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం పాలవుతున్న నేపథ్యంలో తాను ఉమ్మడి రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రగతికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట విజయ రాధిక, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ బోలెం నాగమణి, టీసీ అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, ఏపీఓ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం




**రెడ్డిగూడెం జనవరి 25, మేజర్ న్యూస్:** రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హై స్కూలులో శనివారం ఘనంగా ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ,ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం అని, ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ఉపయోగించటం ద్వారా మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని, ఇది ప్రజల బాధ్యత అని ఆయన వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్కూల్ పిల్లలు, ఉపాధ్యాయులు.. పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు." అనంతరం సీనియర్ ఓటర్లను సత్కరించారు. ముగ్గుల పోటీలలో విజేతలకు ప్రైజులు అందజేశారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె సుశీల దేవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంధం పుల్లయ్య, టిడిపి నాయకులు నాదెళ్ల కేసి బాబు, పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పేట అభివృద్ధికై ప్రత్యేక నిధులు కేటాయించాలి



**జగ్గయ్యపేట,జనవరి 25, మేజర్ న్యూస్ :** విజయవాడలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కలవడం జరిగింది. వరద ప్రభావిత ప్రాంతాలకు నిధులు కేటాయించాలని వినతి పత్రం అందించారు. రెండు నెలల క్రితం అకాల వర్షాల కారణంగా ముంపుకు గురైన జగ్గయ్యపేట పట్టణంలోని వార్డులను ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని, రోడ్లు, పైపులైన్లు, డ్రైన్లు మొదలుకొని చాలా వరకు పాడైపోయాయని సుమారు 14 కోట్ల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, ప్రత్యేక నిధులు కేటాయించి ఆ పనులు పూర్తయ్యాలా చర్యలు తీసుకోవాలని కోరియున్నారు. మంచినీటి పైపుల పై ప్రత్యేక దృష్టి కేటాయించాలని వినతి అందించారు. జగ్గయ్యపేటలో చాలా ఏళ్ల క్రితం ఏర్పాటుచేసిన పైప్ లైన్ల వల్ల ప్రతిసారి మరమ్మత్తులకు గురవుతున్నాయని, దానివల్ల ప్రజలకు పూర్తిస్థాయిలో మంచినీరు అందించలేకపోతున్నామని, అలాగే గత మన ప్రభుత్వంలో జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణాజిల్లాలు తీసుకురావడానికి కృషి చేశామని అది కూడా పైప్ లైన్ రిపైర్ల కారణంగా ప్రజలకు అంతంత మాత్రంగానే చేరుతున్నాయని, గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంలో పైపులైను మార్చడానికి 60 కోట్ల రూపాయలు కేటాయించినట్టుగా పేపర్ పై చూపించినారు కానీ ఒక మీటర్ పైప్ లైన్ కూడా వేయలేదని, ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేయడమే కాకుండా, ప్రతిరోజు మంచినీరు ఇచ్చే విధంగా పైపులైన్లు పునరుద్ధరించడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరియున్నారు. టిట్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని వినతి పత్రం అందించడం జరిగింది.

## మున్సిపల్ శాఖ మంత్రి నారాయణని కోరిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

చంద్రబాబు నాయుడు ముందు చూపు ఆలోచనతో ప్రతి పేదవాడికి సొంత ఇల్లు ఉండాలని దృఢ సంకల్పంతో ప్రతి నియోజకవర్గంలో టిడ్కో ఇళ్ల పేరుతో 75% పూర్తి చేసిన పనులను కూడా, గత ప్రభుత్వ అసమర్థ పాలన మూలంగా ఆ మిగిలిన 25% కూడా పూర్తి చేయలేకపోయారని, కనీసం మౌలిక సదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకురాలేకపోయారని, ఎన్నికల ముందు ఓట్ల కోసం హంగామా చేసిన అది తెలుసుకున్న ఓటర్లు ఓటుతో బుద్ధి చెప్పి కూటమి ప్రభుత్వాన్ని స్పష్టంగా గెలిపించారని తెలియజేశారు. పట్టణంలో సుమారు 3160 కుటుంబాల కలైన టిడ్కో ఇళ్లని పూర్తి చేయాలని కోరియున్నారు. అలాగే 40 సంవత్సరాల క్రితం పంచాయతీగా గుర్తింపు పొందిన జగ్గయ్యపేటలో ఇప్పటికి అలాగే ఉందని, పట్టణాన్ని అభివృద్ధి చేసి పట్టణస్థాయిని మరింత పెంచాలని, ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తిస్థాయి అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకోవాలని, వీలైతే ఒకసారి జగ్గయ్యపేట విచ్చేసి పట్టణ అభివృద్ధికి సహకరించాలని, ముఖ్యంగా జగ్గయ్యపేట పట్టణంలో ఎర్ర కాలవను శుభ్రపరచాలని, గత ముఖ్యమంత్రి తన పుట్టినరోజు నాడు జగ్గయ్యపేటకు వచ్చి ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తానని మాట వరకే పరిమితమయ్యారని ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం చేతల్లో చూపించే విధంగా ఎర్రకాలువను ప్రక్షాళన చేసి ఎర్ర కాలవ కట్టపై నివసిస్తున్న ప్రజలను ఇబ్బందులు లేకుండా ఉండేలా చూడాలని వినతి పత్రం ద్వారా తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో అవగాహన నిమిత్తం ప్రత్యేక అధికారులను జగ్గయ్యపేట పంపించి కావాల్సిన నిధులపై ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రణాళిక బద్ధంగా ప్రత్యేక నిధులు కేటాయిస్తామని జగ్గయ్యపేట అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, సి ఆర్ డి ఏ పరిధిలో ఉన్న జగ్గయ్యపేట ను ఆకర్షనీయ జగ్గయ్యపేట గా తీర్చిదిద్దుతామని, వీలు చూసుకొని జగ్గయ్యపేట వచ్చి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడదామని మని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు పెరం సైదేశ్వర రావు, వెదులాపురి సైదా, నకిరికంటి వెంకట్,దువ్వల రామకృష్ణ, నాయకులు నోముల రఘు, తదితరులు పాల్గొన్నారు.



## కోడిపందాల శిబిరంపై పోలీసులు మెరుపు దాడి చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### రెడ్డిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ బి.మోహన్ రావు

**రెడ్డిగూడెం, జనవరి 25, మేజర్ న్యూస్ :** రెడ్డిగూడెం మండలం, రెడ్డిగూడెం టు నూజివీడు వెళ్ళు రహదారిలో, రెడ్డిగూడెం, నూజివీడు సరిహద్దులో మామిడి తోటలో శనివారం నాడు కోడిపందాలు వేస్తున్నారని రాబడిన సమాచారం మేరకు రెడ్డిగూడెం ఎస్సై బి.మోహన్ రావు వారి సిబ్బందితో కలిసి కోడిపందాల శిబిరంపై మెరుపు దాడి చేశారు. ఈ దాడుల్లో 9 మందినీ అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 8150 -/ నగదు స్వాధీనం చేసుకున్నారు., 18 ద్విచక్ర వాహనాలను స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ మండలంలో ఎవరైనా కోడిపందాలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### మిర్చి పంటకి క్వింటాకు కనీసం రూ. 20,000 మద్దతు ధర ఇవ్వాలి

### తెగులు సోకిన మిర్చి పంటకు నష్టపరిహారం (క్రాఫ్ ఇన్సూరెన్స్) ఇవ్వాలి



**వత్సవాయి, జనవరి 25, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామంలో ఆరుగాలం పండించిన రైతు మిర్చి పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇవ్వాలని, తెగులు సోకిన మిర్చి పంటకి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పంట పొలాలన్ని జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ మాజీ ఎమ్మెల్యే మొండి తోక జగన్మోహన్ రావు,, నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ మాట్లాడుతూ.... గతంలో జగన్ ప్రభుత్వంలో మిర్చి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 49 వేల ఐదు వందల రూపాయలు నష్టపరిహారం అందించింది. ఈరోజు రైతుల్ని ఈ ప్రభుత్వ పట్టించుకునే దాఖలాలు లేవు. ఒకపక్క రైతుకి ఇంత వరకి ఆరు మాసాల అవుతున్న పెట్టుబడి సహాయం అందలేదు. మరో పక్కన పండించిన పంటకి గిట్టుబాటు ధర లేదు. మేము కోరేది ఒకటే రైతుల్ని ఆదుకోవాలి పంటకి కనీస గిట్టుబాటు ధర ఇవ్వాలి తెలియచేస్తున్నాం. లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రైతుల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ ఇన్చార్జి మొండితోక జగన్మోహన్ రావు మాట్లాడుతూ మిర్చి పంటకి గిట్టుబాటు ధర లేక రైతుకి పెనుభారం అవుతుంది. ఒకవైపు ఎరువులు రేటు పెరిగాయి, మరో వైపు కౌలు రైతులకు కౌలు భారం పెరిగింది. రైతుకి అండగా నిలిచిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని తెలిపారు. రైతుకు న్యాయం చేయలేని ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని మండిపడ్డారు. కాబట్టి ఈ ప్రభుత్వం రైతులని తప్పనిసరిగా పట్టించుకోవాలి సరైన గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ మిర్చి పంటకు క్వింటాకు 20 వేల రూపాయలు మద్దతు ధర మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వం తీసుకోవాలి. ప్రభుత్వం మిర్చి ఎగుమతులు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి. మిర్చి పంటల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. ఈ జిల్లాలో గతంలో సుమారు 55 వేల ఎకరాల మిర్చి పంట వేశారు ఈ సంవత్సరం సుమారు 35000 ఎకరాలు మిర్చి పంట వేశారు. ఆర్ బి కే, పిఏసిఎస్ ద్వారా యూరియా సరఫరా అయ్యేటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, బ్లాక్ మార్కెట్ ని అరికట్టాలి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవి కూమార్, రాష్ట్ర ఎంపీపీల సంఘ అధ్యక్షులు మార్కపుడి గాంధీ, ఎంపీపీ కొలుసు రమాదేవి, కేడీసీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సొసైటీ అధ్యక్షులు కనగాల రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, వైస్ చైర్మన్ ఫిరోజ్ ఖాన్,మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల వైకుంఠరావు, జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు రూపుల నాయక్, మాతంగి నాగ బాబు, మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు చోడవరపు జగదీష్, మాజీ ఎంపీపీ పెంటి శ్రీనివాసరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ నంబూరి రవి, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్ట బత్తుల రామారావు, బెజవాడ శీను, సర్పంచ్లు సాగర్, జ్యోతిబ్రహ్మం, సూరిబాబు,కర్నాటి నారాయణ రెడ్డి, నగేష్, రైతు సోదరులు కార్యకర్తలు వాలంటీర్లు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనని ప్రభుత్వానికి తెలియజేశారు.

## లోకేష్‌కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 25 మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా దావోస్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని తిరిగి రాష్ట్రానికి విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ,ఎలక్ట్రానిక్స శాఖ మంత్రి నారా లోకేష్ కు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు. రాష్ట్రానికి కంపెనీలను తీసుకువచ్చి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ధ్యేయంతో దావోస్ లో పర్యటించి వచ్చిన నారా లోకేష్ పట్టుదలకు ప్రతిరూపమని, నవశకానికి వారధిగా కుమార్ రాజా అభివర్ణించారు.

## మేకావారిపాలెంలో పశు ఆరోగ్య శిబిరం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం పాగోలు పంచాయతీ శివారు మేకావారిపాలెంలో శనివారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. నందకిషోర్ పశువులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పశువులు, గొర్రెలు, కోళ్లకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ తోట శ్రీనివాసరావు, జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి, ఎంపీటీసీ మేకా బంగారుబాబు, ఈవో పిట్టు రాంబాబు, గ్రామపెద్దలు మేకా వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, వేమూరి రమేష్ బాబు, గుత్తికొండ వంశీకృష్ణ, మేకా శివప్రసాద్ పాల్గొన్నారు.

## ఓబీసీ సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయండి

### ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను




**జగ్గయ్యపేట, జనవరి 25, మేజర్ న్యూస్ :** పట్టణం లో ఆంధ్ర ప్రదేశ్ బిసి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓబిసి డిమాండ్ల సాధనకై కుల సంఘాల సమావేశం ఆహ్వాన పత్రికను ఆంధ్ర రాష్ట్ర బిసి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరి ప్రహ్లాద్ ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను కి అందజేసి మద్దతు తెలుపవలసినదిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ తమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, బిసి నాయకులు ఆవాలభవానీ ప్రసాద్, పోలంపల్లి బాలకోటి, బండి నరేష్, నాగేశ్వరరావు, న్యాయవాది సామినేని రాము, రిటైర్డ్ ఏఎస్ఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్రిత సాయి క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో 33 మంది విద్యార్థుల ఎంపిక



**కంచికచర్ల జనవరి 25 మేజర్ న్యూస్ :** అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చెన్నై కి చెందిన సదర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ శనివారం తెలియచేసారు.కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బీటెక్,ఎంసీఏ,ఎంబీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వ్రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్, హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. కంపెనీ తరుపున టెక్నికల్ కన్సల్టెంట్స్ గా 3.2 లక్షల వార్షిక వేతనం తో వారికి నియామక ఉత్తర్వులు అంద చేశారన్నారు.ఎంపికైన విద్యార్థులను సెక్రటరీ, కరెస్పాండంట్ కె.రామ మోహన్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్, ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ పి. చిరంజీవి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.




# దేశ భవిష్యత్తుకు ఓటు ఒక ఆయుధం

## ఆర్డీఓ బాలసుబ్రమణ్యం

**గుడివాడ, మేజర్ న్యూస్:** దేశ భవిష్యత్తు నిర్దేశిం చేది ఓటర్లని, అలాంటి ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరు గుర్తించాలని గుడివాడ ఆర్డిఓ బాల సుబ్రమణ్యం అన్నారు. జాతీయ ఓటర్ల దినో త్సవాన్ని శనివారం అన్ని పోలింగ్ బూత్‌ల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా గుడివాడ ఆర్డీవో కార్యాలయం నుండి ఎస్పీ ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల వరకు అధికా రులు, విద్యార్థులు ఓటు విలువపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్పీఎస్ ము న్సిపల్ పాఠశాలలో ఆర్డీవో బాలసుబ్రమణ్యం అధికారులు, విద్యార్థులు ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేసారు.
ఈ సందర్భంగా జరిగిన సభలో ఆర్టీవో బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రాజ్యాంగ వ్యవస్థలో ఎన్నికల సంఘం ఒకటన్నారు. ఓటర్లే దేశ భవిష్యత్తులను నిర్దేశిస్తారని, అలాంటి ఓటు విలువను దేశంలోని ప్రతి పౌరుడు గుర్తిం చాలనీ, విలువైన ఓటును ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వెయ్యాలన్నారు.
18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం 365 రోజులు ఓటర్ల దరఖాస్తు, మార్పులు చేర్పులకు ఎన్నికల సంఘం అవకాశం కలిగిం చిందన్నారు. అనంతరం సీనియర్ ఓటర్లను ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, అధికారులు సత్కరిం చారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు అధికారులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ రామకోటేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ పి, శ్రీనివాస్, 2టౌన్ సీఐ చిన్నినాగ ప్రసాద్, ఆర్థిఓ కార్యాలయ ఏవో బాలాజీ, డి ప్యూటీ తాసిల్దార్ లక్ష్మి. ఆర్క నాగబాబు, ఎంఈ ఓ బాలాజీ, గురురాజు హెరీమియో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.









